
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం
05 మే 2025

## విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రజకీయాలు, సామాజిక అంశలపై అవగాహన ఉండి.. రియగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



## దయాదికి మరో దెబ్బ

# పాక్‌పై వాటర్ బాంబు

2లో

### బాగ్‌లిహార్ డ్యామ్ నుంచి నీరు నిలిపివేత





## మావోలతో చర్చల్లేవ్

3లో

- కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్
- అమాయకులను చంపే వారితో చర్చల ప్రసక్తే లేదు
- నక్సల్స్ ఆయుధాలు వీడాల్సిందే

## రండి.. చర్చిద్దాం..


2లో

- ఈ నెల 5,6 తేదీల్లో ఎప్పుడొచ్చినా మేం సిద్ధం
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం సూచన



# పాక్‌పై వాటర్ బాంబు

**న్యూఢిల్లీ :**
పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి భారత్ దిగ్బంధిస్తున్నది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపేసిన భారత్.. తాజాగా బాగ్లిహార్ ఆనకట్ట నుంచి పాక్‌కు నీటి సరఫరాను నిలిపివేసింది. దాయాదిని ఎండగట్టే చర్యల్లో ఇది రెండోదిగా భావిస్తున్నారు. నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఈ డ్యామ్ స్లూయిస్ స్పిల్‌వేపై ఉన్న గేట్లను కిందకు దించేశారు. దీంతో పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. ఇది స్వల్పకాల చర్యగా అక్కడి అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో అవసరమైతే భారత్ కఠిన చర్యలు తీసుకోగలదని పాక్‌కు తెలియజేసినట్లైందన్నారు. 900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి నిమిత్తం ఈ డ్యామ్‌ను చినాబ్ నదిపై 2008లో నిర్మించారు. ఈ డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు. సింధు జలాల ఒప్పందం కింద పాక్‌కు అత్యధిక వాటా నీళ్లు లభించిన నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎక్కువగా పంటపొలాలు దీ ని పై ఆధారపడి ఉన్నాయి. ఉగ్రదాడి జరిగిన తర్వాత ఏప్రిల్ 26న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేసింది. ఆ తర్వాత 29 నాటికే ఈ డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు వెళుతున్న జలాలు నిలిచిపోయినట్లు ఉపగ్రహ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్‌లోని సియాల్ కోట్ వద్దకు వచ్చే సరికి చినాబ్ పూర్తిగా ఎండిపోయింది. పాక్‌లోని పంజాబ్‌లో పత్తి, వరి సాగుకు ఈ నీరు అత్యంత కీలకం. ఇక గత వారం జీలం నది వరద ప్రవాహం పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భయపెట్టింది.



అక్కడి ముజఫరాబాద్ సమీపంలో గత వారం జీలం నదిలో నీటి మట్టం ఒక్కసారిగా కొన్ని అడుగులు పెరిగిపోయింది. దీంతో స్థానిక అధికారులు హట్టియాన్ బాలా అనే ప్రాంతంలో ఎమర్జెన్సీ ప్రకటించాల్సి వచ్చింది. ముజఫరాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. ప్రజలను నదీ తీరంలోకి వెళ్లొద్దని మసీదుల నుంచి హెచ్చరించారు. ఈ నది అనంతనాగ్ జిల్లా మీదుగా ప్రవహించి చకోఠి ప్రాంతంలో పీవోకేలోకి చేరుతుంది.



## భీమలింగేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణం

### మాజీ ఎమ్మెల్యే మర్రి ప్రత్యేక పూజలు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** మండలంలోని మంతటి గ్రామంలో పురాతమైన శివాలయం పునర్నిర్మించాలని గ్రామస్థులు కోరడంతో తన సొంత డబ్బులతో మాజీ భీమలింగేశ్వర ఆలయాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పునర్నిర్మించారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభా ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సాక్షాత్తు అ పరమశివుని దేవాలయం పునర్నిర్మాణం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ ఆ శివయ్య ఆశీసులతో ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నీట్‌కు 2నిమిషాల ఆలస్యం

### అనుమతించని అధికారులు

**కలంజ్యోతి , మల్యాల :** కొండగట్టులోని జేఎన్‌టీయూలో ఆదివారం నీట్ పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమైంది. జేఎన్టీయూలో రెండు సెంటర్లు ఉండగా మొత్తం విద్యార్థులు 725 మంది అభ్యర్థులు పరీక్షల కు హాజరయ్యారు. మల్లాపూర్ మండలంలోని వివిరావుపేటకు చెం దిన నవ్యకు జేఎన్టీయూ లో సెంటర్ పడింది. పరీక్ష సమయానికి 2 నిమిషాలకు ఆలస్యంగా రావడంతో అధికారులు గేటు బయట నిలిపి వేశారు. దీంతో పరీక్ష రాయలేక పోవడంతో విద్యార్థి కంటతడి పెట్టింది.



## రచయిత ఉహకు జాతీయ పురస్కారం

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** బల్కావ్ బ్యాక్ ప్యాక్ కథలు పుస్తక రచయిత ఉహను కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం వరించింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో హాల్ లో ఆదివాం నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వరంలో ఈ పురస్కారాన్ని ఎమ్మెల్యే డాక్టర్. కుచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి సమక్షంలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు రచయితలు, కవులు ఉహను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




## మెట్‌పల్లి వాసికి ఇంటర్ నేషనల్ బుద్ధపీస్ అవార్డ్

**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాలలోని మా కామాఖ్య హాస్పిటల్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మెట్ పల్లి ప్రాంతంకు చెందిన గద్దె నరహరి ఇంటర్ నేషనల్ బుద్ధ పీస్ అవార్డు 2025 కి ఎంపికయ్యారు. ఈ మేరకు ఈ నెల 2 అస్సాం రాష్ట్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లాకు చెందిన పలువురు నాయకులు, మిత్ర బృందం అభినందించారు.





## రండి.. చర్చిద్దాం

- ఈ నెల 5,6 తేదీల్లో ఎప్పుడొచ్చినా మేం సిద్ధం
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం సూచన

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఆయా సంఘ నేతలతో చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర స్పష్టం చేశారు. ఈ నెల 5, 6 తేదీల్లో కార్మికులు ఎప్పుడు వచ్చినా వారి సమస్యలపై చర్చిస్తామని వెల్లడించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండు పరిసరాలను సందర్శించి, ప్రయాణికులతో మంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. ఆర్టీసీ సంస్థ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన పదేండ్లలో ఆర్టీసీ నిర్వీర్యం అయిపోయిందన్నారు. ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందని చెప్పారు. దానికి కార్మికుల సహకారం అవసరమన్నారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ముఖ్య ఉద్దేశాల మీద సంస్థ నడుస్తుందని చెప్పారు.

# కలంజ్యోతి

3

సోమవారం 05.05.2025 General News


# మావోలతో చర్చల్లేవ్

**కలంజ్యోతి, కరీంనగర్:**

మావోయిస్టులతో మాటల్లేవ్ అని.. అమాయకులను చంపే వారితో చర్చల అనే ప్రసక్తే లేదని కేంద్రం హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్‌అన్నారు. ఆపరేషన్ కగార్ ఆగదని, మావోయిస్టులు ఆయుధాలు వీడాల్సిందేనని స్పష్టం చేశారు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాల్సిందేనని తేల్చిచెప్పారు. తుపాకీ వదిలి పెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు. తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవన్నారు. నక్సల్ హింసలో ఎందరో నాయకులు, పోలీసులు, అమాయక గిరిజనులు చనిపోయారన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులపై నిషేధం విధించింది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టన పెట్టుకున్న వాళ్లతో చర్చలు ఉండవన్నారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపారని గుర్తు చేశారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల తుపాకీ వీడనంత వరకు వారితో చర్చల ఊసే ఉండదని స్పష్టం చేశారు.

పాస్‌పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నామన్నారు. పాకిస్థాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని, వారు కేంద్రంతో సహకరించాలన్నారు. రోహింగ్యాలపై కాంగ్రెస్ తన వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. దానిని కాంగ్రెస్ విజయంగా చెప్పుకోవడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదని వెల్లడించారు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదని, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే ఆ పార్టీ డ్రామాలడుతున్నదని విమర్శించారు.





# వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

- అమ్మవారిని దర్శించుకునేందుకు బోనాలతో తరలివచ్చిన భక్తులు
- బొడ్రాయి, పోచమ్మ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు
- భారీగా తరలివచ్చిన భక్తులు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :**

అచ్చంపేటతో బొడ్రా యి, పోచమ్మ గ్రామదేవతల పునఃప్రతిష్ఠోత్స వం కనుల పండువగా నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివా రం ఉదయం బొడ్రాయి ప్రాణప్రతిష్ఠ చేశారు. జలాభిషేకం చేసేందుకు భక్తులు క్యూకట్టారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని బొడ్రాయి, పోచమ్మ దేవతల పునఃప్రతిష్ఠమహోత్సవానికి బంధు మిత్రులు అధిక సంఖ్యలో తరలిరావడంతో అచ్చంపేటలోని



గోకుల్‌నగర్, సాయినగర్, ఇందిరానగర్, టంగాపూర్ కాలనీలతో పాటు పలు కాలనీలు భక్తులతో కళకళలాడాయి.

**అష్ట దిగ్బంధనంలో అచ్చంపేట**

బొడ్రాయి ప్రతిష్ఠమహోత్సవం ముగిసిన తదుపరి ఆదివారం రాత్రి 10 నుంచి సోమవారం 6 గంటల వరకు పట్టణాన్ని అష్ట దిగ్బంధనం చేశారు. పట్టణంలోని కోటమైస మ్మ దేవత కల్యాణం అనంతరం ప్రత్యేక పూజలు చేసి పట్టణం చుట్టూ పొలి చల్లారు. ఈ సందర్భంగా పట్టణానికి వచ్చే దారులన్నీ బంద్ చేశారు.



**అమ్మవార్లను దర్శించుకున్న నాయకులు**

గ్రామ దేవతలలో ప్రధానమైన బొడ్రాయి, పోచమ్మ దేవతల ప్రాణపతిష్ఠ అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మునిసి పల్ చైర్మన్ శ్రీనివాసులు, వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, బీజేపీ నాయకులు పోతుగంటి భరత్ ప్రసాద్‌తో పాటు మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మాజీ మునిసిపల్ చైర్మన్ నర్సిం హ్మా గౌడ్, కౌన్సిలర్లు, తదితరులు దర్శించుకు న్నారు. డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



# కుంటాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్ట్

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో భాగంగా కుంటాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని 16 గ్రామాల్లో ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మూడు ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలు, పాత రికార్డుల సమస్యలు, పేరు మార్పులు వంటి అంశాలను స్థానిక ప్రజలు ఈ సదస్సుల్లో దరఖాస్తుల రూపంలో ఇవ్వొచ్చని సూచించారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్ట్ కింద అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని, అవసరమైన కార్యాచరణను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూభారతి అమలుతో ప్రజలకు తక్షణ సత్వర సేవలు అందేలా చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు.




# వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలో నేడు, రేపు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించనున్నారు. ప్రేక్షకుల అభ్యర్థన మేరకు శ్రీ సరస్వతి భజన మండలి భక్త బృందం రెండు రోజుల పాటు ప్రదర్శించనున్నట్టు వెల్లడించారు. అనంతారంలోని మార్కెట్ యార్డ్ లో సాయంకాలం 7:30 గంటలకు పెద్ద ఎత్తున ప్రజలు, భక్తా బృందాలు అందరు వచ్చి వీర బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాలలో 200405 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు కలుసుకున్నారు. పాఠశాలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తూముకుంట్ల మోహన్ రెడ్డి, సార్ మల్లేశం, ప్రధానోపాధ్యాయులు తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అంతగిరి బాల పోచయ్య, ఎర్రోజు బ్రహ్మచారి, చేరాల రాజు, మద్దికుంట కనకయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి మనమరాలి జన్మదిన వేడుక

### హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కలంజ్యోతి, ఇల్లంతకుంట:** మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మనమరాలి తొలి జన్మదిన వేడుకకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై చిన్నారికి ఆశీస్సులు అందజేశారు. గాలిపెల్లి గ్రామంలోఆదివారం బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటి, వెంకటరమణారెడ్డి, ఐలయ్య యాదవ్, ప్రసాద్, జ్యోతి, వెంకన్న, కేశవరెడ్డి, ఆనంద్ రెడ్డి, స్వప్న కరుణాకర్ రెడ్డి, పాశం రాజేందర్ రెడ్డి, ఎం నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అల్లెపు రజనీకాంత్, కొమ్ముల నర్సింగం, ఎల్లారెడ్డి, సంపత్ రెడ్డి, రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పులి కృష్ణ, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కడగండ్ల తిరుపతి,శ్రీనివాస్ రావు, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెర రాష్ట్ర అధ్యక్షుడిగా బాలకృష్ణ

**కలంజ్యోతి, నాగారం:** తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేట జైపాల్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఎన్నిక నిర్వహించారు. వడ్డెర ల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవకు గుర్తింపుగా పదవిని కట్టబెట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వడ్డెర సంఘాలను ఐక్యం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపేందర్, రాజు, గోపీ, రమేష్, చంద్ర వెంకన్న, మల్లయ్య, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

# నేటి నుంచి భూభారతి

- 28 మండలాల్లో అమలు
- భూ సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**కలంజ్యోతి, హైదరాబాద్ :** రాష్ట్ర భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భూభారతి అమలు నేపథ్యంలో ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ప్రజాకోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి రెవెన్యూ సదస్సుల్లో వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. సమాజంలో భూమి కీలక అంశమని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కుట్రపూరితంగా, దురుద్ధేశ్యంతో ధరణిని తీసుకొచ్చారని ఆరోపించారు. దాంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజల జీవితాలను ఆగం చేసిందన్నారు. ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వ పెద్దలే ధరణి దందాలకు అండదండలుగా నిలిచారని ఆరోపించారు. ప్రజల ఆలోచనలకు భిన్నంగా గత పదేండ్లలో రాష్ట్రంలో భూ హక్కుల విధ్వంసం జరిగిందని మంత్రి తెలిపారు. రైతులకు రెవెన్యూ సేవలు దుర్భరంగా మారాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సలహాలు, సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిట్లు పొంగులేటి స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని తీసుకురావడం ఒక ఎత్తు అయితే దానిని అమలు చేయడం మరో ఎత్తు అన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో భూభారతిని విజయవంతంగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో భూ సమస్యపై కోర్టుకెళ్లడం తప్ప మరో మార్గం ఉండేదికాదనీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం రైతుల దగ్గరకు వచ్చి వారి సమస్యను పరిష్కరిస్తుందన్నారు.

భూ భారతి అమలవుతున్న మండలాల వివరాలు ఆదిలాబాద్ జిల్లాలోని భరోజ్ ను ప్రభుత్వం భూభారతి పైలెట్ మండలంగా తీసుకున్నది. అలాగే సుజాతనగర్ (భద్రాద్రి కొత్తగూడెం),నడికుడ (హనుమకొండ ), బుగ్గారం (జగిత్యాల), ఘన్‌పూర్ (జనగాం), రేగొండ (జయశంకర్ భూపాలపల్లి), ఇటిక్యాల్ (జోగులాంబ గద్వాల్), సైదాపూర్ (కరీంనగర్), పెంచికల్‌పేట్ (కొమరంభీం ఆసిఫాబాద్), దంతాలపల్లె (మహబూబాబాద్), మూసాపేట్ (మహబూబ్ నగర్), భీమారం (మంచిర్యాల), చిల్పిచెడ్ (మెదక్), కీసర (మేడ్చల్ మల్కాజిగిరి), పెంట్లవల్లి (నాగర్‌కర్నూల్), నకిరేకల్ (నల్గొండ), కుంటాల (నిర్మల్), మెండోరా (నిజామాబాద్), ఎలిగేడ్ (పెద్దపల్లి), రుద్రంగి (రాజన్న సిరిసిల్ల), కుందుర్గ్ (రంగారెడ్డి), కొండాపూర్ (సంగారెడ్డి), అక్కన్నపేట (సిద్దిపేట), గరిడేపల్లె (సూర్యాపేట), ధరూర్ (వికారాబాద్), గోపాల్ పేట్ (వనపర్తి), వర్ధన్నపేట్ (వరంగల్), ఆత్మకూర్ (యాదాద్రి భువనగిరి) మండలాలను ప్రభుత్వం పైలెట్ మండలాలుగా తీసకుని రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నది.

# ఉద్యమంలో దరువు అంజన్న ది కీలకపాత్ర

### శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్:** తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్నది కీలక పాత్ర అని స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో భాస్కర ఆడిటోరియంలో గద్దర్ ఐకాన్ 2024 అవార్డలను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ ప్రసాద్ మాట్లాడా రు. గద్దర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయాడని అతని బతుకంతా ప్రజలతోనే గడిపాడన్నారు. గద్దర్ చేసిన సేవలను గుర్తించి ఆయన పేరు ప్రభుత్వం అవార్డులను ఇస్తుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడు తూ.. ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ త్యాగాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం హర్షిణీ యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేస్తుందన్నారు. టూరిజం శాఖ చైర్మన్ పటోళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ చేసిన సేవలు మరువలేవన్నారు. ప్రజా గాయని విమ లక్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఇంతమంది కళాకారులను గుర్తించడం సంతోషకరమన్నారు. అవార్డు గ్రహిత దరువు అంజన్న మాట్లాడుతూ.. ఉద్య మంలో తాను చేసిన త్యాగాన్ని గుర్తించడం ఆనందరకమన్నారు.



# ట్రెడిషనల్ లుక్‌లో..



కెరీర్ స్టార్టింగ్‌లో యాంకరింగ్ చేస్తూ ఆ తర్వాత సినిమాల్లో కీ రోల్ ప్లే చేసే స్థాయికి ఎదిగిన యాంకర్ అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన యాంకరింగ్‌తో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్నఈ బ్యూటీకి సుకుమార్ డైరెక్షన్‌లో రామ్ చరణ్ హీరోగా నటించిన 'రంగస్థలం' సినిమాలో రంగమ్మత్తగా నటించే చాన్స్ లభించింది. ఆ మూవీతో ఈ అమ్మడు గ్రాఫ్ ఒక్కసారిగా చేంజ్ అయింది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా కొన్ని చిత్రాల్లో మెయిన్ లీడ్ కూడా పోషించింది. అలాగే మరోసారి సుకుమార్ దర్శకత్వంలో బన్నీ హీరోగా వచ్చిన 'పుష్ప' మూవీలో సునీల్ భార్య దాక్షాయణిగా నటించి మెప్పించింది. తన నటనతో అందరికీ షాక్‌కు గురిచేసింది. ఇక రీసెంట్‌గా ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'పుష్ప-2'లో కూడా నటించి అలరించింది. అలా ఓ పక్కా సినిమాలతో బిజీ ఉన్నప్పటికీ నిత్యం సోషల్ మీడియా లోనూ యాక్టీవ్‌గా ఉంటూ తన హాట్ హాట్ ఫొజులతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా అనసూయ తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ట్రెడిషనల్ వేర్‌లో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది. అందులో బ్లూ కలర్ అవుట్ ఫిట్‌లో వావ్ అనిపించింది. తన గ్లామర్‌తో పిచ్చెక్కిస్తుంది. ఇక వీటికి 'కిర్రాక్ బాయ్స్ ఖిలాడీ గర్ల్స్ షో కోసం ఇలా రెడీ అయ్యాను' అని రాసుకొచ్చింది. ఇక వాటిని చూసిన నెటిజన్లు సూపర్ ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.